శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## ఆరుగురు భక్తులు మృతి చెందడం కలచివేసింది



**నెల్లూరు రూరల్, జనవరి 9, ప్రభాతవార్త** వైకుంఠ ఏకాదశి టోకెన్లు తీసుకునే క్రమంలో జరిగి జీవిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం కలచి వేసిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శ్రీవారి దర్శనం కోసం వచ్చి ఇలా జరగడం దురదృష్టకరమన్నారు. భక్తులు మృతి చెందడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకుశాంతి చేకూరాలని ఆయనఅన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు సంబంధిత అధికారులుచర్యలు తీసు కోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పర్యవేక్షించిన వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి



**నెల్లూరు, జనవరి 9, ప్రభాతవార్త–వైద్యం** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి గురువారం నగరంలోని పలు ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పర్యవేక్షించారు. నవాపేట వరదరాజు స్వామి ఆలయం, రంగనాయకులపేట నందు వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో పాటు నెల్లూరు గ్రామ దేవత ఇరుకలల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్‌తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ విభాగం అలాగే విద్యుత్ శాఖ, పోలీసు శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఆలయ పరిసర ప్రాంతాల్లో భారీకేడ్ల నిర్మాణం, మరుగుదొడ్లు, తాగునీరు తదితర ఏర్పాట్లను చేయాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన జడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ



**నెల్లూరు, జనవరి 9, ప్రభాతవార్త – కలెక్టరేట్** విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో మన జిల్లా నుండి ఆరు పాఠశాలల విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది. అందులోతోటపల్లి గూడూరుమండలం, కోదూరు గ్రామంలోని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాఠశాల విద్యార్థులు బి. కీర్తిశ్రీ, డి. రాజశ్రీ ప్రదర్శించిన ప్రాజెక్టు నిత్య జీవితంలో త్రికోణమితీయ అనువర్తనాలు అను ప్రాజెక్టు జాతీయస్థాయి సదరన్ సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక అయిన సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో బి.కీర్తిశ్రీ డి.రాజశ్రీ విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

## ముక్కోటికి పటిష్ట బందోబస్తు : ఎస్పీ సూచనలతో ఏర్పాట్లు చేసిన అధికారులు



**నెల్లూరు క్రైమ్, జనవరి 9, ప్రభాతవార్త** : నేడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లాలోని దేవాలయాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటుకు జిల్లా యస్పి జి.కృష్ణకాంత్ పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు భక్తుల రద్దీకి అనుగుణంగా బందోబస్తు విధుల కోసం పోలీసు సిబ్బంది కేటాయింపుపై గురువారం నగర డిఎస్పి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించారు. దేవాలయాలు, పరిసరాలలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఆయా పరిధిలోని పోలీసులు తగిన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. భక్తులు తాకిడి అధికంగా ఉన్న దేవాలయాల వద్ద బ్యారికేడింగ్, క్యూ మెయింటేనెన్స్ తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్కింగ్ కోసం భక్తులకు ఏర్పాటు చేసిన ప్రదేశంలో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. అనుమానిత వ్యక్తుల వివరాలు, వేలిముద్రల సేకరణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని, ఆలయ కమిటీ ముఖ్యమైన సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచనలు చేశారు.

## జడ్పీలో పలువురికి పదోన్నతులు



**నెల్లూరు, జనవరి 9, ప్రభాతవార్త కలెక్టరేట్** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న వివిధ క్యాడర్లలో 11 మంది పంచాయతీ రాజ్ ఉద్యోగులుకు పదోన్నతులు లభించింది వారిలో, సిహెచ్ పద్మజ సీనియర్ సహాయకులు మండల ప్రజా పరిషత్ జలదంకి నుండి మండల ప్రజా పరిషత్ ఉదయగిరికి పరిపాలన అధికారిగా ఐ నరేష్ బాబు జూనియర్ సహాయకులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడమనూరు నుండి మండల ప్రజా పరిషత్ కోటకి సీనియర్ సహాయకులుగా, టి రవికుమార్ జూనియర్ సహాయకులు మండల ప్రజాపరిషత్ సైదాపురం నుండి మండల ప్రజా పరిషత్ వాకాడికి సీనియర్ సహాయకుడిగా, వి. నాగరాజు జూనియర్ సహాయకులు మండల ప్రజా పరిషత్ అల్లూరు నుండి మండల్ ప్రజా పరిషత్ జలదంకి సీనియర్ సహాయకులుగా, కె గజేంద్ర బాబు, జూనియర్ సహాయకులు జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల గూడూరు (బాలుర) నుండి మండల ప్రజా పరిషత్ వెంకటగిరి కి సీనియర్ సహాయకు లుగా, సిహెచ్ గిరిజా కుమారి రికార్డ్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాముదూరు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడమనూ రుకి జూనియర్ సహాయకు లుగా, ఎస్ మోహన వంశీ ల్యాబ్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈదురు నుండి మండల ప్రజా పరిషత్ సూళ్లూరుపేటకి జూనియర్ సహాయ కులుగా, వై మురళీకృష్ణ రికార్డ్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నపల్లి పాలెం నుండి మండల ప్రజా పరిషత్ సైదాపురంకి జూనియర్ సహాయకులుగా, ఏ రాజకుమార్ లైబ్రరీ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనంతసాగరం నుండి మండల ప్రజా పరిషత్ బాలాయపల్లికి జూనియర్ సహాయ కులు గాను, ఎస్.కె మజాహర్ రికార్డ్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండిపాలెం నుండి మండల ప్రజా పరిషత్ దుత్తలూరు కి జూనియర్ సహాయకులు గాను ,కే శిరీష ఆఫీస్ సబార్డినేట్ మండల ప్రజా పరిషత్ వింజమూరు నుండి మం డల ప్రజా పరిషత్ వరికుంట పాడు టైపిస్ట్ గాను పదోన్నతులు కల్పించారు పై పదోన్నతి ఉత్తర్వులకు సహకరించి న, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జడ్పీ సీఈవో ఎం విద్యారమ ,డిప్యూటీ సీఈవో, జె మో హన్ రావు ,ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రి యల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు లక్కాకుల పెంచలయ్య మరియు ప్రధాన కార్యదర్శి వి దేవ ప్రసన్నకుమార్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారులు ,కే కొండయ్య, ఎన్ వి సుబ్రహ్మణ్యం, అనిల్ కుమార్ ,కె ఎస్ కే ముజీబ్, కే భీమ్ రెడ్డి, బివి రమేష్ బాబు, జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు , పాల్గొన్నారు.

## అదాని కృష్ణపట్నం పోర్టులో కంటి వైద్య శిబిరం



**ముత్తుకూరు, జనవరి 9, ప్రభాతవార్త** అదానీ కృష్ణపట్నం పోర్టు లాజిస్టిక్స్ వర్క్ షాప్, వేర్‌హౌస్ ఆఫీస్, ఎస్ఎస్ 2 బిల్డింగ్‌లో గురువారం వరకు 3 రోజుల పాటు జరిగిన కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదానే కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పోర్ట్‌కు సంబంధించిన నిబద్ధతను జగదీష్ పటేల్ పునరుద్ఘాటించారు. కంటి ఆరోగ్య సమస్యలను ముందస్తుగా రోగ నిర్ధారణ చేయడంలో చికిత్స చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న వైద్య కంటి శిబిరాలతో కార్మికుల శ్రేయస్సును కాపాడేందుకు కొనసాగుతున్న ప్రయత్నాల ప్రాముఖ్యతను జగదీష్ పటేల్ నొక్కి చెప్పారు. మోడరన్ ఐ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ నెల్లూరు, అదానీ ఆక్యుపేషనల్ హెల్త్ సెంటర్ సహకారంతో నిర్వహించిన శిబిరంలో 422 మంది ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

## ఆర్అండ్‌బీ మంత్రిని కలిసిన దండి



**కోవూరు, జనవరి 9 ప్రభాతవార్త :** కేంద్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని గురువారం ప్రముఖ పారిశ్రామిక వేత్త , కాంట్రాక్టర్ దండి శ్రీనివాసులు కలిసి ప్రత్యేకంగా అభినందించారు. నాగపూర్‌లో ఒక కార్యక్రమానికి వచ్చిన నితిన్ గడ్కరీ దంపతులను శ్రీనివాసులు కలిసి వారితో పలు విషయాలను ప్రత్యేకంగా చర్చించారు.

## చదువుతోపాటు క్రీడల్లోకూడా ప్రావీణ్యత ఎంతో అవసరం: ఎమ్మెల్యే



**కావలి, జనవరి 9 ప్రభాతవార్త** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లోకూడా ప్రావీణ్యత ఎంతో అవసరమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని నలంద పాఠశాలల స్పోర్ట్‌మీట్‌ను గురువారం కావలి విక్రమసింహపురి క్రీడామైదానంలో నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి ప్రారంభించారు. ఎమ్మెల్యే దగుమాటి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఫ్లాగ్ పోస్టింగ్ చేశారు. అనంతరం ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. శరీర ధారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతా యన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల్లోపాల్గొనేలా తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించాలన్నారు. విద్యారంగంలో నలంద విద్యాసంస్థల ప్రతిభాపాటవాలను, చైర్మన్ యండి.మజహర్ కృషిని ఎమ్మెల్యే దగుమాటి కొనియాడారు. పోటీల ప్రారంభంలో ఎమ్మెల్యే వాలీబాల్ త్రో చేసి అందరిని ఉత్తేజపరిచారు. విద్యార్థులకు కోకో, వాలీబాల్, క్రికెట్, ప్రాగ్‌జంప్, లెమన్‌స్పూన్, థగ్‌ఆఫ్‌వార్ తదితర క్రీడలు నిర్వహించారు. ఆటలపోటీలలో గెలుపొందినవారికి నలంద విద్యాసంస్థల చైర్మన్ ఎండి మజహర్ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో నలంద డైరక్టర్ ఎండి వశీం, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఏఎంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, వైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, టిడిపి రాష్ట్ర మహిళాకార్యదర్శి పోతుగంటి అలేఖ్య, ప్రముఖ కాంట్రాక్టర్ సేవాతత్పరుడు మన్నెమాల గోవిందరెడ్డి, పి.డి డాక్టర్ ప్రసాదరెడ్డి, టిడిపి నేతలు మొగిలి కల్లయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌లను ప్రతిరోజు పర్యవేక్షించండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 9, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను ప్రతిరోజు సంబంధిత నోడల్ అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. స్థానిక ఇందిరా భవన్ రోడ్డు లోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ గురువారం ఉదయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్ నందు కమిషనర్ స్వయముగా అల్పాహారం స్వీకరించారు క్యాంటీన్ లో ప్రజలకు అందుతున్న భోజన నాణ్యత, తాగునీరు, వంటశాల నిర్వహణ, నిర్ణీత సమయమునకు టిఫిన్, భోజనం ఏర్పాటును తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు. సంబంధిత నోడల్ అధికారులు ప్రతిరోజు తనిఖీ చేసి ఆహార నాణ్యత, మోతాదు తదితర అంశాలను క్రమం తప్పకుండా, క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందజేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ 46వ డివిజన్ మండపాలవీధి, కాపు వీధి, గడ్డంవారి వీధి, ట్రంకు రోడ్డు, తదితర ప్రాంతాలలో పర్యటించారు. మరమ్మతులకు గురైన డస్ట్ బిన్ల స్థానంలో వేరే కొత్త వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు. నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలు పరిశుభ్రంగా ఉండేలా, ప్రజలకు ఉపయోగపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య కార్మికులంతా విధుల నిర్వహణలో తప్పనిసరిగా యూనిఫామ్, గ్లౌజులు ధరించాలని ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లను ప్రతి గృహానికి అనుసంధానించే చర్యలు వేగవంతం చేయాలని, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నగరవ్యాప్తంగా రోడ్లపై ఉన్న గుంతలు, ప్యాచ్ వర్క్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నూతన భవన నిర్మాణాల ప్రాంగణంలో భవనానికి సంబంధించిన నిర్మాణ ప్లాను, అప్రూవల్ అనుమతులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**వందశాతం వసూళ్లు రాబట్టాలని** అనంతరం వార్డు సచివాలయ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఆస్తి పన్ను, నీటి కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని 100 వసూళ్లు రాబట్టాలని సూచించారు. విద్యుత్ స్తంభం ఉన్న ప్రతి పోల్ కు విద్యుత్ లైటును ఏర్పాటు చేయాలని, మరమ్మత్తులు గురైన వాటి స్థానంలో నూతన లైట్లు క్రమం తప్పకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణలో ఇరుకైన సందులలో చిన్నపాటి పుష్కార్ట్ వాహనాలను వినియోగించి చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరపాలని కమిషనర్ ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున 46వ డివిజన్ లోని మూడు సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయమని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా నూతన నిర్మాణాలను గుర్తించడం, రోడ్డు ఆక్రమణల అంశంపై విధులు సరిగా నిర్వహించనం దున ప్లానింగ్ సెక్రటరీ కి షోకాజ్ నోటీసు జారీ చేయమన్నారు. విధులలో అలసత్వం ప్రదర్శించిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, రెవిన్యూ, ఇంజనీరింగ్, ప్లానింగ్ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు ఆస్తులు కాపాడుతా



**- దాతల ద్వారా వక్ఫ్‌బోర్డు కోసం 65,783 ఎకరాలు వచ్చాయి**

**- ఎకరాలు 31,590 అన్యాక్రాంతం**

**- ఆన్‌లైన్‌లోనే ఫిబ్రవరి 1 నుండి లావాదేవీలు**

**నెల్లూరు, జనవరి 9, ప్రభాతవార్త–వైద్యం** రాష్ట్రంలో ఉన్న 65,783 ఎకరాల వక్ఫ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడతామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. వన్ టౌన్ గల రాష్ట్ర వక్ఫ్‌బోర్డు రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు ఆస్తులు భగవంతుడి కోసం దాతలు ఇచ్చారని, వాటి ద్వారావచ్చే ఆదాయాన్ని ముస్లిం మతానికి చెందిన పేదలకు , వితంతువులకు, అనాథలకు ఖర్చు చేస్తామే కాని ఇతరులు ఆక్రమించుకోవడానికి కుదరదన్నారు. వక్ఫ్‌బోర్డు ఆస్తి అంటే దేవుడి ఆస్తి అని దానికి బోర్డు చైర్మన్, సభ్యులు ధర్మకర్తలుగా మాత్రమే ఉంటామని అంతే కాకుండా ఆ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడే బాధ్యత మాపై ఉందన్నారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులు భగవంతుని కోసం దాతలు ఇచ్చారన్నారు. మసీదులకు మా తాతలు ధర్మకర్తలుగా, ముతావల్లిగా ఉన్నారని, కాబట్టి మేము ఆ ఆస్తిని అమ్ముకోవచ్చు అన్న అపోహలో కొందరు ఉన్నారన్నారు. అది జరగదు, జరగనీయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తిరుమల వెంకటేశ్వరస్వామిని భక్తితో చూసినట్టు వక్ఫ్‌బోర్డు ఆస్తులను కూడా అలాగే చూస్తారని, ముఖ్యమంత్రి నాపై పెట్టిన వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడతానన్నారు. ఎప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల అవసరాలకోసం వక్ఫ్‌బోర్డు భూములను నష్టపరిహారంగా తీసుకోవచ్చని, కాని ప్రైవేటు వ్యక్తులకు అదికుదరదన్నారు. గతంలో 65,783 ఎకరాల భూమి మసీదులు, దర్గాలకు దానంగా ఇచ్చారన్నారు. ఇందులో 31,590 ఎకరాల భూములు ఆక్రమణలో ఉన్నాయన్నారు. ఈ భూములను కొందరు తెలిసి, తెలియక కొన్నారన్నారు. కొన్నవారు ప్రతి అంగుళం భూమిని వెనక్కి ఇవ్వాల్సిందేనన్నారు. వక్ఫ్ భూముల ఆక్రమణలపై సర్వే సంపూర్ణంగా జరగడం లేదన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 651 ఎకరాలపై 40 ఫిర్యాదులు వచ్చాయన్నారు. కలెక్టర్, ఎస్పీలు ఈ ఫిర్యాదులపై దర్యాప్తు చేయాలని కోరుతున్నామన్నారు. జిల్లాలో వక్ఫ్ ఇన్‌స్పెక్టర్లు చేయాల్సిన పనులను ఆక్రమణదారులు అడ్డుకుంటున్నారన్నారు. వక్ఫ్‌బోర్డు కు వచ్చిన ఆదాయం ఆయా ప్రాంతాల్లోనే అభివృద్ధికి ఉపయోగిస్తామన్నారు. ఉదాహరణకు కొండవీటి దర్గాకు 87 ఎకరాల వక్ఫ్‌భూమి ఉండగా వాటిలో సగం ఆక్రమణలో ఉందన్నారు. వాటి పరిశీలనకు వెళ్లిన అధికారులపై దాడి చేశారన్నారు. ప్రస్తుతం దాడి చేసిన వాళ్లు జైల్లో ఉన్నారన్నారు. ఇతర దేవతలకు చెందిన లడ్డూ వాస్తవంగా రూ.5వేలు, రూ.10వేలు ఉన్నదాన్ని వేలంలో ప్రజలు రూ.5లక్షలకు పైగా కొంటున్నారన్నారని, ఇది మంచి పని అని, దేవుడి కోసం చేస్తున్నామనే నమ్మకంతో కొంటున్నారన్నారు. కాని వక్ఫ్‌బోర్డుకు చెందిన ఆస్తులు తక్కువకు కొన్నారని, ఇదెక్కడి న్యాయమో తెలియడం లేదన్నారు. ఇది దేవుడి ఆస్తి అనిఅందరం ధర్మంగా ఉందామన్నారు. దేవుడి ఆస్తి కాపాడి పేద ప్రజలకు మేలు చేయాలనే ఆశతో ఉన్నామన్నారు. ఫిబ్రవరి 1 నుండి వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్నీ ఆన్‌లైన్‌లో ఉంటాయని, వచ్చే రెవెన్యూ కూడా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తామన్నారు. జిల్లాలో వేల ఎకరాల వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. వక్ఫ్‌బోర్డు నుంచి వచ్చే ఆదాయం నుంచే సిబ్బంది జీత భత్యాలు చెల్లించాల్సి ఉందన్నారు. ఇకపై నుంచి కమర్షియల్ భూములను ఖాళీగా ఉంచమని, లీజ్‌కు ఇస్తామన్నారు. దాని వల్ల వక్ఫ్‌బోర్డుకు ఆదాయం వచ్చేటట్లు చూస్తామన్నారు. లీజకు ముస్లింలు మాత్రమే తీసుకోవాలన్న రూల్ ఏమీలేదని, ఏమాత్రం వారైనా ఆ ఆస్తులను లీజుకు తీసుకోవచ్చన్నారు. వక్ఫ్‌బోర్డు ఇస్లాం సెక్యులర్ అని అన్నారు. మా తాత రాజు, నేను రాజు అంటే కుదరదని, ఆ రోజులు పోయాయని, వాస్తవానికి దగ్గరగా ఉండాలన్నారు. ఏ మతానికి చెందిన వారికైనా శక్తిసామర్థ్యం ఉంటే వక్ఫ్ బోర్డు భూములు లీజుకు తీసుకోవచ్చన్నారు. ప్రథమ ప్రాధాన్యత అంటూ ఎవ్వరికి ఉండదన్నారు. కాని ప్రొహిబిటెడ్ పనులకు మాత్రం అంటే మద్యం షాపులకు అలాంటి వాటికి మాత్రం వక్ఫ్‌బోర్డు ఆస్తులు ఇవ్వమన్నారు. లీజుఆస్తులపై వచ్చే రెవెన్యూ మాత్రం ముస్లిం మతానికి చెందిన పేదలు, వితంతువులు, అనాథలకు మాత్రమే అందిస్తామన్నారు. అంతే కాకుండా తెలంగాణ నుంచి రూ.50 కోట్లు వరకు మన రాష్ట్రానికి రావాల్సి ఉందన్నారు. పక్క రాష్ట్రాల నుంచి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు నిధులు తెచ్చుకుంటున్నాయని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ కూడా తెచ్చుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి చేయాలనే సంకల్పంతో ఉన్న వక్ఫ్‌బోర్డుకు అందరూ సహకరించాలని కోరుతున్నానన్నారు.

## దళారులకు కొమ్ముకాస్తున్న వీఆర్వో సూర్యను సస్పెండ్ చేయాలి



**సైదాపురం, జనవరి 9, ప్రభాతవార్త** పేద గిరిజనులు, దళితులకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్‌మెంట్ భూములకు రికార్డులు తారుమారు చేసి దళారుల పేర్లను రికార్డుల్లోకి ఎక్కించిన వీఆర్వో సూర్యను అధికారులు వెంటనే విధుల నుండి తొలగించాలని అఖిల భారత రైతు కూలిసంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో ఎదుట జోగిపల్లి గ్రామానికి చెందిన గిరిజనులు, దళితులు తమ భూములను ఆక్రమంగా వీఆర్వో సూర్య దళారులకు రాసిచ్చాడని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించి తహశీల్దార్ ఈగా రమాదేవికి తమకు న్యాయం చేయాలంటూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డీపీ పోలయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని జోగిపల్లి గ్రామంలో గతంలో సీలింగ్ ద్వారా ప్రభుత్వం పేద గిరిజన దళిత ప్రజలకు సాగు చేసుకునేందుకు సుమారు 32 ఎకరాల అసైన్డ్‌మెంట్ భూములను ఇవ్వడం జరిగింది. వారి పేర్లు కూడా 1బీ, అడంగల్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. అయితే ఆ గ్రామంలోని సర్వే నెంబరు 15/2, 51/1లోని సుమారు 16 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన మేకల కృష్ణమనాయుడు వారి అనుచరులు దౌర్జన్యం చేసి వారికి అనుకూలంగా ఉండే వీఆర్వో సూర్యని ఇన్‌ఛార్జీ వీఆర్వోగా నియమించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే వీఆర్వో సూర్య దళితులపై వివక్ష చూపుతూ భూస్వాములకు తొత్తులుగా వ్యవహరిస్తూ దళితుల భూములను దళారులకు రికార్డుల్లో ఎక్కించి పేద ప్రజలకు భూములు దక్కనీయకుండా చేస్తున్నాడని పోలయ్య తెలిపాడు. ఈ విషయమై జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి జరిగిన సంఘటనను వివరించడం జరిగిందని ఆయన స్పందించి పేద ప్రజలు సాగు చేసుకుంటున్న భూములను అనధికారికంగా పట్టాలు పొంది పేర్లు నమోదు చేసి ఉంటే వాటిని తొలగించి వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించినప్పటికి ఆయన ఆదేశాలను కూడా లెక్కచేయకుండా వీఆర్వో బేఖాతర్ చేస్తూ దళితుల పేర్లను రికార్డుల్లో తొలగించి దళారుల పేర్లు ఎక్కించాడని పోలయ్య తెలిపాడు. పేద ప్రజల భూములను దళారులకు రాసిచ్చిన వీఆర్వోను వెంటనే విధుల నుంచి తొలగించి వారికి భూములను అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.



**పరిశీలించి చర్యలు తీసుకుంటాం:** తమకు సంబంధించిన భూములను వీఆర్వో సూర్య రికార్డులు తారుమారు చేసి దళారులకు ఎక్కించాడని జోగిపల్లి గ్రామస్తులు ఇచ్చిన వినతిమేరకు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ఈగా రమాదేవి తెలిపారు.

## బాధితులను పరామర్శించిన ప్రశాంతిరెడ్డి : ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

**కోవూరు, జనవరి 9 ప్రభాతవార్త : తిరుపతిలో** జరిగిన తొక్కిసలాటలో ఆరుమంది భక్తులు మృతిచెందడంపై ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆమె గురువారం ఉదయం హుటాహుటిన తిరుపతికి వెళ్లి పద్మావతి ఆస్పత్రిలో, సిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారితో ఆమె మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, ఎవరూ అధైర్య పడవద్దని ఈ సందర్భంగా ఆమె



స్పష్టం చేశారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై సంబంధిత డాక్టర్లతో చర్చించారు. బాధితుల యోగక్షేమాలపై ఆరా తీసి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆమె వైద్యులకు సూచించారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని, తప్పకుండా వారి కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా



పటిష్ట చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షలు పరిహారంప్రకటించిన విషయమైఆమె సంతోషం వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతిచేకూరాలని పేర్కొన్నారు.

## ఆకట్టుకున్న నృత్య రూపకాలు

**కోవూరు, జనవరి 9 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం ముందస్తు హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.హిందీ దివస్ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినులు ప్రదర్శించిన పలు నృత్య రూపకాలు ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. కేవలం హిందీ భాషలో రూపొందించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు సభను ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులను సైతం ఈ నృత్య రూపకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



## ఘనంగా ముందస్తు హిందీ దివస్

**కోవూరు, జనవరి 9 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం ముందస్తు హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలు ఝాన్సీరాణి మాట్లాడు తూ భారత దేశం ఎన్నో సంస్కృతులు, ఆచారాలు, విభిన్న సాంప్రదాయాలు కలిగిన దేశమన్నారు. భారతదేశంలో ఎన్నో భాషలు భాషయాసలతో కూడిన భిన్నత్వంలో ఏకత్వం కూడిన గొప్ప సంస్కృతి మనదేనన్నారు. మన జాతీయ భాష హిందీ.. ప్రస్తుత కాలంలో హిందీ నేర్చుకోవడానికి చాలామంది ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఉద్యోగాల్లో హిందీ భాష కీలకంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఒక భాష ఉండడం ఎంతో అవసరమని, కానీ ఒక ప్రాంతం సుస్థిరంగా ఉండాలంటే భాష ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, ఏ. కామాక్షమ్మ, ఎస్కే కరిమున్నిసా, ఎస్కే షమీమ్‌లు, హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు పూర్తిస్థాయిలో వివరించారు. హిందీ భాష అనేది కేవలం జాతీయ భాష కాదని, ప్రపంచ భాష అని ఈ సందర్భంగా వారు సూచించారు.



## నేడు వైకుంఠ ఏకాదశి

**కోవూరు, జనవరి 9 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం తెల్లవారు జామున స్వామివారి ద్వారదర్శన కార్యక్రమం ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతా చార్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా కోవూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఆళ్ల కృష్ణారెడ్డి, వారి కుటుంబ సభ్యులు వ్యవహ రిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



**– నేడు వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు**

కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి ద్వార దర్శన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నాగరాజాచార్యులు తెలిపారు. వేకువసామున నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి దీవెనలు పొందాలన్నారు.

## రాఘవలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**కోవూరు, జనవరి 9 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రాఘవ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను కరస్పాండెంట్ మారుతీ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేపట్టిన హరిదాసు వేషధారణ , పలు సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



## ఎన్‌పీఎస్ఎస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోండి

**ఇందుకూరుపేట, జనవరి 9, ప్రభాతవార్త :** రైతులు, శాస్త్రవేత్తలను అనుసంధానం చేసే ఎన్‌పీఎస్ఎస్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు రాజకుమార్ రైతులకు సూచించారు. గురువారం ఇందుకూరు టలోని పంట పొలాలను ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్‌పీఎస్ఎస్ యాప్‌ను రైతుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని రైతులకు, శాస్త్రవేత్తలకు అనుసంధానం చేసి రైతులు వేసే పంటలలో ఎలాంటి పురుగులుగాని, తెగుళ్లు గాని వచ్చినప్పుడు రైతులే స్వయంగా పంటలలో ఏ భాగాలలో అయితే పురుగులు గాని, తెగుళ్లు గాని ఆశిస్తాయో అటువంటి భాగాలను ఈ యాప్ ద్వారా ఫోటోలు తీసి రైతులు పెట్టినట్లయితే మొక్కలను ఆశించిన ఆ తెగులుకు గాని, పురుగు గాని నష్టపరుస్తూ లక్షణాలు, దాని యొక్క నివారణ పద్ధతులు వెంటనే ఈ యొక్క యాప్‌లో రైతులకు కనిపిస్తుందన్నారు. అందువల్ల వ్యవసాయ శాఖ ఆంధ్రప్రదేశ్ వారి, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి ఆదేశాల మేరకు పంటలు సాగు చేయు ప్రతి రైతు కూడా ఈ యొక్క ఎన్‌పీఎస్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించుకోవాలని రైతులకు తెలియజేశారు. వ్యవసాయాధికారులు, సిబ్బంది పంటలు సాగు చేసే ప్రతి రైతు ద్వారా ఎన్‌పీఎస్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. అందువలన సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ కుమార్ ఇందుకూరుపేట వారు వ్యవసాయాధికారులతో కలిసి రైతుల పొలాలకు వెళ్లి రైతులు చేత ఈ ఎన్‌పీఎస్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి దాని గురించి ఇందుకూరుపేట పంట పొలాల్లో రైతులకు వివరించారు. అయితే ఈ యాప్ ప్రస్తుతం ఇంగ్లీష్‌లోనూ, హిందీలోనూ పని చేస్తుందని, దీనిని అతి తొందరలో తెలుగులో కూడా పని చేస్తుందని అన్నారు.



## వేదగర్భ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**సీతారామపురం జనవరి 9 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సీతారామపురంలోని వేదగర్భ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతు సంక్రాంతి యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు చక్కగా వివరించారు.ముందుగా చిన్నారులకు వాళ్ళ తల్లులతో బోగి పండ్లు పోయించి బోగి మంటల చుట్టు గొబ్బెమ్మలు తట్టించి పిల్లలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.కోడి పందాలు,గంగిరెద్దుల ఆటలు మొదలుకొని ప్లిలల చేత గాలిపటాలు ఎగురు వేయించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ పవన్ కుమార్,ప్రిన్సిఫల్ నరేష్, ఉపాధ్యాయబృంధం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వింజమూరులో సంక్రాంతి సంబరాలు

**వింజమూరు, జనవరి 9, ప్రభాతవార్త:** వింజమూరులోని నేతాజీవికాస్, రవి ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహి ంచారు. ముందుగా సాంప్రదాయ దుస్తుల్లో వచ్చిన చిన్నారులను ఒక చోట చేర్చి భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. చిన్నారులు ఆనందోత్సాహాలతో భోగిమంటలు వేసి కేరింతలు కొట్టారు. హిందూ పండుగల ఆచారాలు, విశిష్టతల గురించి ఉపాధ్యాయులు తెలిపారు. సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాల గురించి ఏ పండుగ ఎలా జరుపుకోవాలో తెలిపారు. సంక్రాంతి పండుగంటే మూడు రోజులు





జరుపుకుంటారని, మొదటిరోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవ రోజు మకర సంక్రాంతి జరుపుకుంటారని, పడుగ సందర్భంగా సంప్రదాయ పిండివంటలు, దైవపూజలు, బంధువుల రాకపోకలు ఉంటాయని, విద్యార్థులు సెలవురోజుల్లో ఇంటివద్దనే ఉంటూ తల్లిదండ్రులతో గడపాలన్నారు. బయట తిరిగేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో నేతాజీ వికాస్ కరస్పాండెంట్ కె.వి.రత్నం, రవి ఉన్నతపాఠశాల కరస్పాండెంట్‌లు గుండా శ్రీనివాసులు, ఎన్.మహేశ్వర్‌రావ్, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాసులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యం

**సంగం జనవరి 9 ప్రభాతవార్త :** ఎంపిడిఒ కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమాన్ని ఎంపిడిఒ షాలెట్, వెలుగు ఏపిఎం రవి శంకర్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ఉల్లాస్ టీచర్లకు హాజరుపట్టి, అభ్యాసకుల కరదీపి కలను ఎంపిడిఒ షాలెట్,ఏపిఎం రవిశంకర్‌రెడ్డి అందజేశారు.మండలంలో 458 మంది నిరక్షరాసులను గుర్తించినట్లు వారు తెలిపారు. మండలంలో 46 కేంద్రాలలో టీచర్ల ద్వారా ఉల్లాస కార్యక్ర మాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఈకార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని చెప్పారు.



## మాతినవారిపాళెంలో అక్రమమద్యం విక్రయాలపై దాడులు

**కావలి, జనవరి 9 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం మాతినవారిపాళెం గ్రామంలో చట్టవిరుద్ధంగా మద్యం విక్రయిస్తున్నవారిపై గురువారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు ఆకస్మికదాడులు నిర్వహించారు. సందు రామయ్యవద్ద ఉన్న 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎస్.శ్రీనివాసులు, ఎస్ఐ దేవిక, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.



## ఇద్దరు పేదపిల్లలను చదివించేందుకు దత్తత తీసుకున్న "పచ్చిపులుసు"

### అందరి ప్రశంశలు అందుకున్న పచ్చిపులుసు పార్వతి, వేదవ్యాస్

**కావలి, జనవరి 9 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని ప్రముఖ వ్యాపారి పచ్చిపులుసు వెంకన్న సతీమణి పార్వతి, కుమారుడు వేదవ్యాస్‌లు ఇద్దరు పేదపిల్లలను చదివించేందుకు దత్తత తీసుకున్నారు. గురువారం కావలి తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు, బియ్యం వితరణచేశారు. ఈ కార్యక్రమంలో పచ్చిపులుసు పార్వతి, ఆమె కుమారుడు వేదవ్యాస్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సంయుక్త సేవాసంస్థ చేస్తున్న సేవలను గుర్తించి ఈ సంస్థ ద్వారా మధుబాబు, మంజుల అనే ఇద్దరు పేదపిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు దత్తత తీసుకోవడం జరిగిందని హర్షధ్వానాలమధ్య ప్రకటించారు. ఈ ఇద్దరు పిల్లలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఈ నెలనుంచి తన కుమారుడు పచ్చిపులుసు వేదవ్యాస్ అందిస్తారన్నారు. ఈ ఇద్దరు పిల్లలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా చేస్తున్న సేవలను వారు అభినందించారు. మిగిలిన పిల్లలకు సంరక్షణ అందిస్తున్న దాతలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పచ్చిపులుసు పార్వతి, ఆమె కుమారుడు వేదవ్యాస్‌లను సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర చిరుసత్కారం చేసి కృతజ్ఞతలు తెలిపారు. పచ్చిపులుసు వెంకన్న కుటుంబం ఇద్దరు పేదపిల్లలను దత్తత తీసుకుని వారికి ఉన్నత చదువులు చదివించేందుకు నిర్ణయం తీసుకోవడంతో పట్టణంలో పలువురి ప్రశంశలు అందుకున్నారు.



## సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు

**అనుమసముద్రంపేట, జనవరి9,ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలో జిల్లా వెనుకబడిన తరగుతల సంక్షేమ శాఖ, ఇతర కార్పోరేషన్ల ద్వారా ఆర్థికంగా వనుకబడిన వారికి జీవనోపాది ని కల్పించేందుకు 46మందికి సబ్సిడీతో కూడిన బ్యాంక్ రుణాలు అందజేస్తామని ఎంపిడిఒ ప్రసన్నకుమారి తెలిపారు. ఈనెల 16వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. బిసి కార్పోరేషన్ ద్వారా 30మందికి, కాపు కార్పోరేషన్ ద్వారా 4, రెడ్డి కార్పోరేషన్ ద్వారా 4, ఇబిసి కార్పోరేషన్ ద్వారా 5, కమ్మ కార్పోరేషన్ ద్వారా 2, ఆర్యవైశ్య కార్పోరేషన్ ద్వారా 1, మొత్తం 46 మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు అందజేస్తామన్నారు. సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకునేవారు కులం, పుట్టిన తేదీ సర్టిఫికేట్‌లు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, పాస్‌ఫోర్ట్‌సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్‌బుక్, సెల్‌ఫోన్ నెంబర్ తీసుకొని ఆన్‌లైన్ సెంటర్‌లో కాని, సమీప సచివాలయంలో కానీ దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ తెలిపారు.



## వందరోజుల సంసిద్ధతాకార్యక్రమాన్ని పరిశీలించిన ఎంఇఒ

**అనుమసముద్రంపేట,జనవరి9,ప్రభాతవార్త:** మండల విద్యాశాఖాధికారి ఎం.జ్యోతి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో, మండలం లోనిగు ఒపర్లపాడు లో జరుగుతున్న 10వ తరగతి సంసిద్ధతా కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. సంక్రాంతి సెలవల్లో 10వ తరగతి విద్యార్థులు ఇంటివద్ద చేయాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. విద్యార్థులను వారి సామర్థ్యాలను బట్ట్ ఎబిసిడి గ్రూపులుగా చేసి డిగ్రూప్ విద్యార్థులను ఉపా ధ్యాయులు దత్తత తీసుకొని చదివించాలనే విషయాన్ని ఉపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థులు నిర్వహించే ముందస్తు సంక్రాంతి సంబరాలు కార్యక్రమాలను ప్రారంభించి పిల్లలను అభినందించారు. పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని షేక్ సుదియా చేసిన 'సోది' ఏకపాత్రాభినయం పిల్లలను ఆకర్షించింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం

**వింజమూరు, జనవరి9,ప్రభాతవార్త:** వింజమూరులోని యర్రబల్లిపాళెంలో వెలసియున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో శుక్రవారం తెల్లవారుజామున 3గంటల నుండి ఉత్తర ద్వారం నందు స్వామివారు దర్శనమిస్తారు. ఉదయం 9గంటలకు స్వామివారు గ్రామోత్సవం జరుగుతుంది. శేషతల్పంపై శయనించే విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు వైకుంఠానికి తరలి వెళ్ళి ముక్కోటి దేవతలతో కలసి భూలోకానికి వచ్చే సందర్భం వైకుంఠ ఏకాదశి అన్నారు. పరమ పవిత్రమైన ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకుంటే జన్మజన్మాల పాపాలు తొలగిపోయి పుణ్య లోకాలు ప్రాప్తిస్తాయని ప్రతీతి. ముక్కోటి ఏకాదశి రోజు విష్ణుదర్శనం తర్వాత పూజ చేసి ఉపవాసం ఉంటే అఖండ ఐశ్వర్యం సిద్ధిస్తుందని ప్రతీతి. కావున భక్తులు స్వామివారిని దర్శించుకొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి పునీతులు కావాలని ఆలయ దర్మకర్తల మండలి కోరారు.



## సైనికుల్లా పనిచేస్తాం

**వింజమూరు, జనవరి9,ప్రభాతవార్త:** తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలతో జరిగిన సమావేశానికి వింజమూరు మండల యువ నేతలు భోగిరెడ్డి చంద్రారెడ్డి, నీలం సంజీవరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి వింజమూరులోని పార్టీ పరిస్థితులను వివరించారు. జగన్మోహన్‌రెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరునెలలకే ఇబ్బందుల్లో ప్రజలు ఉన్నారని అండగా నేతలు నిలుస్తూ పార్టీని మరింత బలోపేతంగా చేయాలని దిశ నిర్దేశం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను, మానిఫెస్టోలోని హామీలను గాలికి వదిలేసిన విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రానున్నది వైసిపి ప్రభుత్వమేనని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని , అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు అండగా ఉండడంతోపాటు వారికి భరోసా కల్పించేలా వైసిపి పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, యువనాయకుడు అభినయరెడ్డి, కర్నాటి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి బలోపేతానికి సైనికుడిలా పనిచేస్తా

**వింజమూరు, జనవరి9,ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి పూర్వ వైభవం తెచ్చేందుకు ఒక సైనికుడిలా పనిచేస్తానని వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు , వింజమూరు మండల వైసిపి మాజీ కన్వీనర్ , ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పల్లాల కొండారెడ్డి జగన్ మ్మోహన్‌రెడ్డితో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి అహర్నిశలు పనిచేస్తానని, పార్టీనేతలతో సమన్వయంతో క్షేత్ర స్థాయి కార్యకర్తలతో నిరంతరం అందుబాటులో ఉంటూ ఉదయగిరి నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసిపి జెండాను ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, యువ నాయకుడు అభినయరెడ్డి, రాష్ట్ర రైతు సాధికారత సంస్థ మాజీ కోఆర్డినేటర్ కర్నాటి ప్రభాకర్‌రెడ్డి, వింజమూరు యువ నాయకుడు పల్లా ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కిశోర వికాసంపై శిక్షణ

**వింజమూరు, జనవరి9,ప్రభాతవార్త:** వింజమూరులోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం కిశోర వికాసంపై మండల స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పద్మజాకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా భేటి బచావో– భేటి పడావో పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరించేందుకు తాను ముందుంటానన్నారు. కిశోర వికాసం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, ఆహారం, నాణ్యమైన విద్య, ఆత్మరక్షణ, నైపుణ్యం, ఉపాది తదితర కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి అమలు చేయాలన్నారు. బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు అడుగువేయాలన్నారు. అనంతరం సిడిపిఒ పద్మజాకుమారి మాట్లాడుతూ కిశోరబాలికలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించేందుకు శిక్షణా కార్యక్రమాన్ని ఏరా ్పటు చేశామన్నారు. 8 నుండి 15సంవత్సరాల లోపు బాలికల సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, పంచాయతీరాజ్ వివిధ శాఖల సమన్వయంతో బాలికల వివక్షత లేకుండా వారిని ముందుకు నడిపేందుకు చర్యలు తీసుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు నివారణా చర్యలు చేపట్టేందుకు సమాజంలోని తల్లిదండ్రులకు సరైన అవగాహన కల్పించాలన్నారు. ప్రతి సచివాలయం నుండి మహిళాపోలీస్ , విద్యాశాఖ నుండి ఆసక్తి కలిగిన ఉపాధ్యాయుల ద్వారా బాల బాలికల సమస్యలపై తీసుకోవాల్సిన చర్యల గురించి పాఠశాలకు వెళ్ళి బాలికలతో సమావేశం నిర్వహించి వారికి సరైన మార్గంలో దిశనిర్దేశం చేస్తారన్నారు. బాలికల సంఘ ఫెసిలిటిఏటర్ నైపుణ్యాలు , లింగవివక్షత, నైపుణ్యం, ఉపాది , వ్యక్తిగత పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుండి రక్షణ, మానవ అక్రమరవాణా, బాల్యవివాహాలను అరికట్టడం కిశోరవికాసం లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ హమీద్, ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి, ఎంఇఒ మధుసూదన్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సుజాత, షకీల, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఆర్ ఎస్ ఆర్ లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**బిట్రగుంట జనవరి 9 ప్రభాతవార్త:** బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు ఈసీఈ డిపార్ట్మెంట్ మరియు ఎన్ ఎస్ ఎస్ సంయుక్తంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను కోలాహలంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో హిందూ సాంప్రదాయ మరియు తెలుగు రాష్ట్రాల సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటగా భోగిమంటలతో ప్రారంభించి భోగిమంట చుట్టూ కోలాటాల కొలహలంతో సందడి చేశారు. ఆ తర్వాత రంగవల్లుల పోటీలతో కాలేజీ మొత్తం ఉత్సాహంతో ఉల్లాసంగా సాగిందని తెలిపారు. రంగవల్లులలో మొదటి బహుమతిగా పీ. స్వైల్ ఈసీఈ సెకండ్ ఇయర్, ద్వితీయ బహుమతి టీ. మేఘన థర్డ్ ఏఐ డిఎస్ మరియు తృతీయ బహుమతిని పి. భాను సెకండ్ ఏఐ డిఎస్ విద్యార్థినులు గెలుపొందగా వారికి ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం కన్సిలేషన్ బహుమతులను కూడా ఐదుగురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి వి సునీల్ రెడ్డి, ఏవో ఆర్ వి రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ కిరణ్ కుమార్ అన్ని విభాగాలు అధిపతులు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు..



## బిట్రగుంట లో వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు పర్యటన

**బిట్రగుంట జనవరి 9 ప్రభాతవార్త:** బోగోలు మండలం బిట్రగుంట గ్రామం లో గురువారం వ్యవసాయశాఖ ఉన్నత అధికారులు పర్యటించారు. వరి పొలాలను పరిశీలించి రైతులకు తెగుళ్లు, నానో యూరియా వాడకం పైన అవగాహన కలిగించారు. ఈ కార్య క్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శివనా రాయణ, కావలి అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయకుమార్, ఇఫ్కో జిల్లా మేనేజర్ లక్ష్మినారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారిణి విజయలక్ష్మి, గ్రామ వ్యవసాయశాఖ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



## దేవస్థానం కు వితరణ

**బిట్రగుంట జనవరి 9 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం లో గురువారం స్వామి వారివక్షస్థలం, దోవతి కి గోల్డ్ పాలిష్ చేసి దాతలు కావలి రూరల్ మండలం ముసునూరు కు చెందిన మన్నెమాల గోవిందరెడ్డి అందచేసారని ఈఓ రాధాకృష్ణ తెలిపారు.



## ఈస్ట్‌వుడ్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**కలిగిరి,జనవరి 9, ప్రభాతవార్త;** కలిగిరి మండలం బొమ్మరాజుచెరువు ఈస్ట్‌వుడ్‌స్కూల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలుజరుపుకున్నారు. విద్యార్ధులు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్న ఈ సంబరాల్లో బసవన్నలు, హరిదాసులు,వివిధరకాల కళాకారుల వేషదారణలు ఇలా అనేక రకాల వేషదారణలతో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బోగిమంటవేసి అందులో చలికాసుకున్నారు. గాలిపటాలు, ముగ్గులపోటీలు నిర్వహించి బహుమతుల కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్ధులకు సంక్రాంతి విశిష్టతను స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్,కోటిరెడ్డి ఉపాధ్యాయులు, విధ్యార్ధులు, విద్యార్ధుల తల్లిదండ్రులు, స్తానికులు యపాల్గొ న్నారు. అయ్యపరెడ్డిపాళెంలో; కలిగిరిమండలం అయ్యపరెడ్డిపాలెం ప్రాదమిక పాఠశాలలో ముంద స్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.ఉపాధ్యాయులు విధాయర్ధుల చేత బోగిమంటలు వేయించి విద్యార్ధులతో కలసి ఆనందంగా గడిపారు. ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు కందుల వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు.

## కలిగిరిలో కిశోరి వికాసం

**కలిగిరి, జనవరి09, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన కలిగిరిలో ఐసిడియస్ ఆద్వర్యంలో గురువారం కిశోరివికాసం కార్యర్కమంజరిగింది.యంపిడిఓ కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో అదికారులు మాట్లాడుతూ కిశోరి బాలికల విషయంలో అధికారులుప్రత్యేక ర్రద్ద తీసుకోవాలన్నారు. 5సంవత్సరాలనుండి 15సంవత్సరాల బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏమిటో పాఠశాలల్లోనిఉపాధ్యాయులు తెలియజేయాలన్నారు.బాలికల్లో నైపుణ్యాభివృద్ది పెంపొందించే విధంగా శిక్షణ ఇవ్వాలన్నారు.బాల్యవివాహాలు ఎక్కడ జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే అరికట్టాలన్నారు. బాలికలకు సంపూర్ణ ఆహారం అందించేవిదంగా అంగన్వాడీ కార్యకర్తలు చర్యలుతీసుకోవాలన్నారు.బాలికలకు నాన్యమైన విద్యను అందించేవిదంగా అందరూ కృషిచేయాలన్నారు.బాలికలు లైంగిక వేదింపులనుండి బయట పడేందుకు ప్రతిఒక్కరూపాటు పడాలని, బాలికల అక్రమ రవాణాను కట్టడి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ ,యంఇఓ సురేష్ ఐసిడియస్ అధికారులు, ప్రాధమిక ఆరోగ్యకేంద్ర శిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి జిల్లా ఏర్పాటుకు సహకరించండి

**ఉదయగిరి,జనవరి 9, ప్రభాతవార్త :** అనాదిగా ప్రభుత్వాల నిరాధరణతో వెనుకబాటుకు గురైందని ఇకనైనా అభివృద్ధి పథంవైపుకు అడుగులు పడేందుకు జిల్లా సీనియర్ నాయకులుగా తోడ్పాటు అందించాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఉదయగిరి టీడీపీ నాయకులు కోరారు. బుధవారం వింజమూరులో జరిగిన ఆత్మీయ సమావేశంలో టీడీపీ నాయకులు జి.ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లోని వెనుకబడిన 21 మెట్ట మండలాలను కలిపి ఉదయగిరి జిల్లాగా చేయాలని వారు కోరారు. దశాబ్దాలుగా ఎదురు చూసిన సోమశిల హై లెవల్ కాలువ ద్వారా గానీ, వెలుగొండ ప్రాజెక్టు ద్వారా గానీ సాగర్ జలాలు పారలేదన్నారు. తాగు, సాగునీరు లేక మెట్ట ప్రాంతప్రజలు దశాబ్దాలుగా ఇక్కట్లు పాలవుతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. విద్య, వైద్య, రవాణా తదితర సౌకర్యాలు లేక ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెనుకబడిన ప్రాంతాన్ని జిల్లా చేయడం ద్వారా శీఘ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని వారు కోరారు. టీడీపీ నాయకులు రియాజ్, జి.శ్రీనివాసులురెడ్డి, బి.నరసింహులు, నల్లిపోగు రాజా తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధీహామి పనులపై విచారణ

**కలువాయి జనవరి 9 ప్రభాతవార్త :** మండలంలోని చింతళపాలెం గ్రామం నందు జరిగిన ఉపాధీ హామి పనులపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం అంబుడ్స్ మెన్ వెంకటరెడ్డి విచారణ చేపట్టారు. ఈ సందర్భగా జాబ్ కార్డ్స్‌లో ఉన్న పలువురు దగ్గరకు వెళ్ళి ఇందుకు సంబందించిన వివరాలను సేకరించారు. అనంతరం ఉపాధీ హామి కార్యాలయానికి వెళ్ళి గత ప్రభుత్వంలో జరిగిన పనులకు సంబందించిన రికార్డులను స్వాదీనం పరచుకున్నారు.



## ఎపివిడబ్ల్యుఎస్‌హెచ్‌జిఇఎ క్యాలెండర్ ఆవిష్కరణ



**బుచ్చి జనవరి 9 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఆరోగ్య కార్యదర్శిలు (ఎఎన్ఎం)లు, గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఎంపిడిఓ శ్రీహరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకమ్మ, ( పంచేడు సచివాలయం) జిల్లా వైస్ ప్రెసిడెంట్, జిల్లా ట్రెజరర్ సిహెచ్.భారతి ( జొన్నవాడ సచివాలయం), ఇపి మెంబర్లు ప్రశాంతి,అరుణ, దొరసానమ్మ, వాణి,సహన,కవిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆనం నోరు అదుపులో పెట్టుకో వైసిపి నాగార్జున



**నెల్లూరు రూరల్, జనవరి 9, ప్రభాతవార్త :** హుందా రాజకీయాలకు మారుపేరు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అతనిపై ఆలోచన చేస్తే ఊరికినేది లేదు. అంటూ గురువారం మీడియా సమావేశంలో నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీ యువజన నాయకుడు ఊటుకూరు నాగార్జున విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి నారాయణ దగ్గర మార్కులు కోసమా నీ తాపత్రయం అర్థమవుతుందని మింగేస్తురాలు విసిరారు. ఈ సందర్భంగా ఊటుకూరు నాగార్జున ఆనం వెంకటరమణారెడ్డి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తి ఇద్దరు. రాజకీయాల్లో సభ్యత మరిచి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్న టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా ఆనం వెంకట రమణారెడ్డి మీడియా సమావేశాల్లో అసభ్య పదజాలాలను వాడుతూ రాజకీయ విలువలను దిగజారుస్తున్నారన్నారు. 2019 ముందు రెడ్ క్రాస్ ఎన్నికలకు ముందు కేవలం ఇంజక్షన్లు వేసే విధంగా ఉండేదని ఇప్పుడు నెల్లూరు రెడ్ క్రాస్ రాష్ట్ర వ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. నువ్వు ఒక బచ్చా అని మేము కూడా అనగలమని కానీ రాజకీయాల్లో విలువలు మరింత దిగజారకూడదని వదిలేస్తున్నామన్నారు. 2019 ఎన్నికల సమయంలో నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నారాయణ ఓడిపోయి ఐదేళ్లు అంతు పంతులు లేకుండా పోయాడన్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్లో నారాయణ అనుచరులు అక్రమ కట్టడాలు చేస్తున్నారని దీనిపై టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి స్వయంగా కార్పొరేషన్ అధికారులకు నోటీసులు ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. అధికార పార్టీ నేతలు చేస్తున్నాడంతో ఆనం వెంకటరమణారెడ్డి నేడు నోరు మూసుకున్నారన్నారు. రాజకీయ కమెడియన్‌గా ఆనం వెంకటరమణా రెడ్డి నిలిచిపోయారని వ్యంగంగా వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయ ఎన్నికల్లో ఒక చరిత్ర సృష్టించి మూడు జిల్లాల ఎమ్మెల్సీగా గెలుపొందిన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పై విమర్శలు మానుకోకుంటే అదే స్థాయిలో తమ విమర్శలు ఉంటాయని హెచ్చరించారు. అన్ని విధాలుగా సిద్ధమైతే ఇంటికి మేము సిద్ధమని తెలిపారు.

## మంత్రి మెప్పు పొందేందుకే తిరుమల నాయుడు ఓవరాక్షన్

**– వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి**



**నెల్లూరు రూరల్, జనవరి 9, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమల నాయుడు అర్ధరహిత్యంగా మాట్లాడుతున్నాడు అంటూ ఫైరయ్యారు. నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ రోడ్‌లోని రాంజీ నగర్ వైసిపి నగర నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు టిడిపి నేత తిరుమల నాయుడు రాజకీయ పబ్బం గడుపుకునేందుకు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని అమర్యాదగా, స్థాయికి మించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. చంద్రశేఖర్ రెడ్డి వద్ద విద్యార్థిగా, విద్యార్థి విభాగం నేతగా మెలిగిన తిరుమల నాయుడుకి చంద్రశేఖర్ రెడ్డి మనస్తత్వం గురించి తెలియదా అని ప్రశ్నించారు. పర్వత రెడ్డి కరోనా లాంటి కష్ట సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి రెడ్ క్రాస్ ద్వారా ఎన్నో సేవలందించారని తెలిపారు. కరోనా సమయంలో మంత్రి నారాయణ ప్రజల్లో కూడా కనిపించకుండా అని ప్రశ్నించారు. ఈరోజు చంద్రశేఖర్ రెడ్డిని తిరుమల నాయుడు నువ్వు అని ఏకవచనంతో సంబోధించడంతో పాటు నారాయణ ఆఫీస్ వాళ్ళు వ్రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌ను చదివి మాట్లాడటం సరికాదని తెలిపారు. అన్నీ తెలిసిన తిరుమలనాయుడు ఈ రోజు కేవలం రాజకీయ లబ్ధి కోసమే చంద్రశేఖర్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. సైకిల్ మీద తిరిగే తిరుమల నాయుడు ఈరోజు ఇన్నోవా కారులో తిరిగే స్థాయికి ఎలా వచ్చారు. మాకు తెలుసునన్నారు. గతంలో ఇసుక విధానంపై పోరాటం చేసిన తిరుమల నాయుడు, భవన నిర్మాణ కార్మికులను మభ్యపెట్టి వారి వద్ద నుంచి ఎంతెంత వసూలు చేశారో అందరికీ తెలుసన్నారు.ఆ విషయం తెలిసి తెలుగుదేశం పార్టీ నేతలు మిమ్మల్ని దూరం పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మొన్నటి వరకు ఇసుకను తిరుమల నాయుడు 35 వేల రూపాయలకు అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని తిరుమల నాయుడు మాట్లాడితే బాగుంటుందని హెచ్చరించారు.

## బోగోలు మార్కెట్ వీధిలో పౌర సరఫరాల డిటి తనిఖీలు



**బిట్రగుంట జనవరి 9 ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీలోని మార్కెట్ వీధిలో గురువారం కావలి పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్ విజయమ్మ ఎండియూ వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండియు వాహనాల ఆపరేటర్లు ప్రతిరోజు ఉదయం ఏడు గంటలకే పంపిణీని ప్రారంభించి త్వరిత గతిన వినియోగదారులకు రేషన్ సరుకుల్ని పంపిణీ చేయాలన్నారు ఎండి యూ వాహన ఆపరేటర్లు పంపిణీ శాతాన్ని కూడా పెంచాలన్నారు నిబంధనలు ఉల్లంఘించిన ఆపరేటర్ల పై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వాహనం లో సరకుల పంపిణి పైన ఆమె ఆరా తీశారు.

## ఉల్లాస్ పథకం క్రింద నిరక్షరాస్యులకు పుస్తకాలు పంపిణి



**బిట్రగుంట జనవరి 9 ప్రభాతవార్త:** బోగోలు మండల పరిషత్ కార్యాలయం లో గురువారం ఉల్లాస్ పథకం క్రింద నిరక్షరాస్యులకు పుస్తకాలు ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం పంపిణి చేశారు. బిఎల్ఓలు గుర్తించిన వారికీ వీటిని అందచేయటం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమం లో వెలుగు ఏపిఎం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**కొడవలూరు, (విడవలూరు), జనవరి 9, ప్రభాతవార్త :** మండలం యల్లయపాలెం గ్రామం జడ్పీ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు ప్రధానోపాధ్యాయులు రామలింగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చివరి పనిదినం కావటంతో పాఠశాల ఆవరణంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభోగంగా జరిగాయి. బాలికలకు ముగ్గుల పోటీలు, బాలురకు గాలి పటాల పోటీలను నిర్వహించారు. అనంతరం హరిదాసుల గానాలు, గంగిరెద్దుల ఆటల, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామపెద్దల సమక్షంలో ఆకాశన్ని అంటే బోగిమంట వేసి సంక్రాంతి పాటలతో ఉత్సాహంగా సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు వంశీ, కట్టా ప్రభాకర్ రెడ్డి , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిధి దాటితే కఠిన చర్యలు - సిఐ గంగాధర్



**ఆత్మకూరు, జనవరి9,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోనొ ప్రధాన వీధిలో షాపులకు కేటాయించిన హద్దులు దాటి రోడ్డుపైకి వస్తువులను పెడితే వారిపై చర్యలు చేపడతామని ఆత్మకూరు సిఐ గంగాధర్ హెచ్చరించారు. ఆత్మకూరు ఎస్ఐ జిలానీ, పోలీస్ సిబ్బందితో కలిసి గురువారం సోమశిల రోడ్ సెంటర్ నుండి సత్రం వరకు సిఐ పర్యటించారు. ఈ సందర్భంగా షాపుల ఎదుట నిర్మించి ఉన్న కాలువను దాటి రోడ్డుపైకి వస్తువులను, బోర్డులను , వాహనాలను నిలిచి ఉన్న వారిని హెచ్చరించి అక్కడి నుండి వాటిని తొలగింప చేశారు. మరోసారి ఇలా రోడ్డుపైకి షాపుల వస్తువులను తెచ్చిపెడితే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. రానున్న సంక్రాంతి పండుగ రోజులను దృష్టిలో ఉంచుకొని పట్టణానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి భారీగా ప్రజలు వచ్చే అవకాశముంన్నందున , వాహనాల రద్దీ దృష్ట్యా షాపుల ఎదుట ఎటువంటి వస్తువులను పెట్టవద్దని , వాహనాలు నిలుపుదల చేయవద్దని, షాపుల యజమానులకు సూచించారు. పట్టణ ప్రధాన బజారులో ఖాళీస్థలం వద్ద వాహనాలను నిలిపేందుకు మార్జిన్ ఏర్పాటు చేసి ప్రతిపాదనను మున్సిపల్ కమీషనర్‌తో కలిసి పరిశీలిస్తామన్నారు. పండుగల సందర్భంగా ఏర్పడే రద్దీని దృష్టిలో ఉంచుకొని షాపుల యజమానులను కూడా సహకరించాల్సిందిగా వారు సూచించారు. ప్రస్తుతం కేవలం సూచనలు మాత్రమే చేసినట్లు మరోసారి రోడ్డుపైకి షాపుల ఎదుట వారి వస్తువులు కనిపిస్తే వాటిని స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణి



**బుచ్చి జనవరి 9 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి గుడి వద్ద సాయిబాబా మందిరం వద్ద ,కోదండరామస్వామి గుడి వద్ద నిరుపేదలకు దుప్పట్లు మరియు దోమతెరలు వితరణ చేశారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తిరివీధి సుబ్రమణ్యం, సెక్రటరీ పత్తిపాటి మస్తాన్‌బాబు, ట్రెజరర్ సరాబు వెంకట నాగేశ్వరరావు, లయన్స్‌క్లబ్ సభ్యులు దరిశి బాల నరసింహరావు, తిరివీధి రాజేంద్రప్రసాద్, కనిగెల్పుల సురేష్, తెలనాకుల వెంకటేశ్వర్లు,సోము రామచంద్రారెడ్డి,రాచూరు మాల్యాద్రి,బోగనాథం వెంకటేశ్వర్లు, తెలనాకుల మురళీ తదితరులు పాల్గొన్నారు. లయన్స్‌క్లబ్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందిస్తున్నారు.

## కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి



**కావలిరూరల్, జనవరి09 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎల్.సురేష్‌బాబు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా బిసి సెల్ అద్యక్షులు కమలాపురి శ్రీనివాసగౌడ్, జిల్లా ఎస్‌సిసెల్ కార్యదర్శి తాటిపర్తి బాబులు డిమాండ్ చేయడం జరిగింది. ఏఐసిసి, ఎపిసిసి పిలుపుమేరకు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆదేశాలమేరకు కావలి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి పొదలకూరి కళ్యాణ్ ఆధ్వర్యంలో గురువారం కావలి ఏరియావైద్యశాల ఎదురుగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొని హోమ్‌మంత్రి అమిత్‌షా క్షమాపణలుచెప్పి వెంటనే రాజీనామ చేయాలని వినతిపత్రాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి రాజీనామాపత్రాన్ని సమర్పించి నినాదాలతో నిరసనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు పఠాన్ ఖాదర్‌బాష, దగదర్తి మండల అద్యక్షులు పైడి రవీంద్రబాబు, యువజన కాంగ్రెస్‌పార్టీ నాయకులు యు.తిరుమలరావు, కావలి పట్టణ ఎస్‌సి సెల్ అద్యక్షులు కిషోర్ మరియు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు

**ఆత్మకూరు, జనవరి9,ప్రభాతవార్త:** ఆత్మకూరు పురపాలక సంఘం లో వెనుకబడిన తరగుతల సంక్షేమశాఖ, ఇతర కార్పోరేషన్ల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారికి జీవనోపాది కల్పించేందుకు సబ్సిడీ రుణాలు అందిస్తున్నారని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ తెలిపారు. ఈనెల 16వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసే వారు వారి దరఖాస్తును ఎపిఒబిఎంఎంఎస్‌లో ఈనెల 16వ తేదీ లోపు ఆన్‌లైన్ చేయాలన్నారు. దరఖాస్తుదారుడు కులము, పుట్టిన తేదీ సర్టిఫికేట్లు, రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు, బ్యాంక్ పాస్‌బుక్, సెల్‌ఫోన్ నెంబర్ తీసుకొని ఆన్‌లైన్ సెంటర్ లో గాని, సమీప సచివాలయంలో కానీ దరఖాస్తు చేయాలని మున్సిపల్ కమీషనర్ తెలిపారు.

## మర్రిపాడులో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**మర్రిపాడు, జనవరి9,ప్రభాతవార్త:** మండలంలోని మర్రిపాడు జడ్పీ ఉన్నతపాఠశాలలో సంక్రాంతిని పురస్కరించుకొని ముందస్తుగా సంక్రాంతి సంబరాలను గురువారం నిర్వహించారు. విద్యార్థుల చేత వివిధ రకాల ముగ్గులను వేయించారు. ముగ్గులు వేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సంక్రాంతి విశిష్టతను వివరించేందుకు ఈకార్యక్రమాన్ని నిర్వహించామని పాఠశాల సిబ్బంది తెలిపారు.

## శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు



**అనంతసాగరం, జనవరి9, ప్రభాతవార్త:** మండలంలోని అనంతసాగరంలోని శాంతినికేతన్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి భోగి మంటలు వేశారు. విద్యార్థులు ఎంతో అందంగా ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పెట్టారు. విద్యార్థులు వేసిన విచిత్ర వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా గాలిపటాలు ఎగురవేశారు. ఈసంక్రాంతి సంబరాల సందర్భంగా నిర్వహించిన పోటీలో గెలిచిన విద్యార్థులకు అనంతసాగరం మండల ఎంఇఒ-2ప్రభాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు నర్శింహులు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ జి.ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు ముందు ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామని, సంక్రాంతి పండుగ సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయులకు , విద్యార్థుల తల్లిదండ్రులకు , విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల్లో మన తెగులు సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి.భువనేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.5వేలు సాయం అందించిన దొడ్ల మల్లిఖార్జున్



**ఇందుకూరుపేట, జనవరి 9, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం గ్రామం అమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు టీడీపీ యువ నాయకుడు దొడ్ల మల్లిఖార్జున్ సేవా కార్యక్రమాలు చేస్తూ గురువారం రోజున కాకర్ల దిబ్బ సంఘంలో పొట్లూరు సీనయ్య 59 సంవత్సరాలు ఉండగా అనారోగ్యంతో చనిపోయాడు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్ఫూర్తితో నియమించిన అమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈరి ప్రవీణ్, వెంకటశేషయ్య, వెంకయ్య పాల్గొన్నారు.

## వేసవి నీటి ఎద్దడిపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, జనవరి 9 ప్రభాతవార్త :** రానున్న వేసవి కాలంలో మండలంలో ఏ గ్రామంలో కూడా మంచినీటి ఎద్దడి తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు కూడా ప్రస్తుతం ఈ సంక్రాంతి పర్వదినాల సందర్భంగా ఆలయాల ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాన్నారు. అదేవిధంగా కోవూరు మండలంలోని రోడ్ల మరమ్మతులపై సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సంక్రాంతిలోగా రోడ్లకు మరమ్మతులు చేసేలా చూడాలన్నారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సర్వేలను మరింత వేగవంతం చేసి సకాలంలో వాటిని పూర్తి చేసేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌కో ఏఈలు రమేష్, గిరిధర్, మునిరాజాలు మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై ప్రజాప్రతినిధులు కూడా సంబంధిత గ్రామాల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ఇటువంటి మంచి పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ఈ సోలార్ విద్యుత్‌కు ప్రత్యేక రాయితీ కూడా అందిస్తుందని, ఇటువంటి మంచి అవకాశాన్ని గృహ విద్యుత్ వినియోగదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బాలికోన్నత పాఠశాలలో శుభదిన్ కా భోజన్



**కోవూరు, జనవరి 9 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 700 మందిపైగా విద్యార్థులందరికీ గురువారం ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన శుభదిన్ కా భోజన్ పథకం సందర్భంగా అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని పెద్దలు, నాయకులు, వ్యాపారస్తులు ఎవరైనా వారి ఇంట్లో శుభకార్యాల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయాల్లో వారికి నచ్చింది ఏర్పాటు చేసే అవకాశం ప్రభుత్వాలు కల్పించే అవకాశం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## సంగం వెలుగు కార్యాలయంలో కిశోర వికాసం



**సంగం జనవరి 9 ప్రభాతవార్త:** సంగం వెలుగు కార్యాలయంలో కిశోర వికాసం మండల స్థాయి శిక్షణా తరగతులు ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పద్మావతి ,రమాదేవి నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిడిఒ షాలెట్, సిడిపిఒ సునీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బాల్యవివాహ్ రహిత రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని తీర్చి దిద్దాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ మల్లయ్య, ఎపిఎం రవి శంకర్‌రెడ్డి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు,ఎంఎస్‌కెలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గర్భవతులు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలి డాక్టర్ రామ్‌సెంటర్ డైరక్టర్ కూనం తాతిరెడ్డి



**కావలి, జనవరి09 ప్రభాతవార్త :** గర్భవతులు మూఢనమ్మకాలబారిన పడకుండా వైద్యుల సలహాలు పాటిస్తూ ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని డాక్టర్ రామ్‌సెంటర్ డైరక్టర్ కూనం తాతిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకంకింద డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ సహకారంతో కావలి రాజీవ్‌నగర్ పిహెచ్‌సి సెంటర్ ఆధ్వర్యంలో గురువారం గర్భవతులకు, బాలింతలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాతిరెడ్డి మాట్లాడారు. పౌష్ఠికాహారం తీసుకుని రక్తహీనతలేకుండా చూసుకోవాలన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ క్రమంతప్పకుండా గర్భవతులు వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. మాతృమరణాలు, శిశుమరణాలు లేకుండా చూడడం ఈ పథకం ఉద్దేశమన్నారు. గర్భవతులకు అనేక వైద్యసలహాలు ఇచ్చారు. తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ లింగవివక్షత, బాల్యవివాహాలవలన నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి కమ్యూనిటి ఆర్గనైజర్ సునీత, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ నిర్వాహకులు ఐరన్‌పోలిక్ సిరప్‌లు పంపిణి చేశారు.

## సీఆర్ఎంటీలతో మండల విద్యాశాఖాధికారి సమావేశం



**ఉదయగిరి, జనవరి 9, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి-2 తోట శ్రీనివాసులు గురువారం సీఆర్ఎంటీలతో సమావేశం నిర్వహించారు. సంక్రాంతి సెలవులలో సీఆర్ఎంటీలు చేయాల్సిన నిధులపై సూచించారు. ఈసందర్భంగా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ సీఆర్ఎంటీలు వారి వారి కాంప్లెక్స్ స్కూల్స్ పరిధిలోని పాఠశాలల వివరాలు సచివాలయ పంచాయతీ కార్యదర్శికి అందించి హౌస్ హోల్ సర్వే నందు మ్యాపింగ్ కానీ విద్యార్థుల వివరాలతో పంచాయతీ కార్యదర్శి వచ్చినప్పుడు వారికి సరియైన సమాచారం ఇచ్చే విధంగా ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలని అన్నారు. అపార్ ఎంట్రీ, ఎస్ఏ 1 మార్క్స్ ఎంట్రీ, పదో తరగతి విద్యార్థుల 100 రోజుల యాక్షన్ ప్లాన్‌కు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి విద్యార్థుల గ్రేడ్స్ వివరాలు, ఉపాధ్యాయులచే విద్యార్థుల దత్తత వివరాలు, విద్యార్థుల కేస్ స్టడీ వివరాలకు సంబంధించి రిజిస్టర్స్ మెయిటింగ్ చేయాలని ప్రధానోపాధ్యాయులకు సీఆర్ఎంటీలు తెలియజేయాలని అన్నారు.

## పదోన్నతి పొందిన గజేంద్ర బాబు



**విడవలూరు, జనవరి 9 ప్రభాతవార్త :** జిల్లాలో ప్రజా సేవకుడిగా పేరు పొందిన ఓ గిరిజనుడు కొమరగిరి గజేంద్ర బాబు జిల్లాలో ప్రజల కోసం ప్రజా సేవ చేస్తూ ఆదర్శవంతుడిగా పేరుపొంది జూనియర్ సహాయకులుగా పలు మండలాల్లో పనిచేస్తూ అంద రికీ ఆప్యాయంగా ఉన్న గజేంద్ర బాబుకు జిల్లా అధికారులు సీనియర్ సహాయకులుగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈఓ విద్యారమ, డిప్యూటీ సీఈవో మోహన్ రావు పదోన్నత ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు ఇవ్వ దం జరిగింది. అన్ని వేళలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిపా లన అధికారి కొండయ్య, సుబ్రహ్మణ్యం, అనిల్ కుమార్, ఎస్.కె ముజీబ్, భీమ్ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

## రైతులకు అవగాహన ఏవో వెంకట కృష్ణయ్య




**విడవలూరు, జనవరి 9, ప్రభాతవార్త:** మండలం దంపూరు, వావిళ్ళ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎలుకల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎలుకల నివారణ కోసం నూకల బియ్య ంతో నూనె కలిపి పొలం గట్లపై ఉంచినట్లయితే తద్వారా ఎలుకలు నివారణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులుతదితరులు పాల్గొన్నారు.

## భారత తొలి మహిళల ఉపాధ్యాయులకు ఘన నివాళులు



**ఉదయగిరి, జనవరి 9, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం తొలి మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమాకు ఘన నివాళులర్పించారు. ఫాతిమా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ బాలికల విద్యకు ఆమె చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం సంక్రాంతి సందర్భంగా ముందస్తుగా రంగవల్లి భోగి వంటి పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనవిజ్ఞాన వేదిక నాయకులు దస్తగిరి అహ్మద్ రామిరెడ్డి, నాయబ్, రసూల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంత్రి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



**కావలి, జనవరి09 ప్రభాతవార్త :** కావలిపట్టణ వెంగళరావునగర్‌లోని క్రాంతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ నగళ్ల శ్రీనివాసకిరణ్ ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థులు సాంప్రదాయాలను చాటిచెప్పేలా రంగవల్లులు వేశారు. గాలిపటాలను ఎగురవేశారు. భోగికుండను ఏర్పాటుచేసి చెరుకుగడలతో అలంకరించారు. అనంతరం సంక్రాంతి పండుగ పాటలతో, సాంప్రదాయ వేషధారణలతో కోలాటనృత్యాలుచేసి అందరిని ఆకట్టుకున్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ పాఠశాల కరస్పాండెంట్ నగళ్ల శ్రీనివాసకిరణ్ మాట్లాడుతూ తెలుగువారి పండుగ సంక్రాంతి అని తెలిపారు. ఈ పండుగ తెలుగు ఆచార, సాంప్రదాయాలకు అద్దంపడుతుందన్నారు. పిండివంటలు, భోగిమంటలు, గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు, బసవన్నల నృత్యాలు, చిన్నారుల ఆటపాటలు మన ఆచార, సాంప్రదాయాలు మరుగున పడకుండా రేపటి తరాలకు తెలియచేసేలా సంక్రాంతి సంబరాలను ప్రతి ఒక్కరూ జరుపు కోవాలని ఆయ న కోరారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉ పా ధ్యాయులు, విద్యా ర్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## కిశోర బాలికల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి



**బుచ్చి జనవరి 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఓ కార్యాలయంలో కిశోర వికాసం మండలస్థాయి ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆద్వర్యంలో నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిడిఓ శ్రీహ రి, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కిశోర బాలికలకు మొదట ఆహారపు అలవాట్ల గురించి తల్లిదండ్రులు తెలియజేయాలని సూచించారు.. అలాగే అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు గ్రామంలో కిశోర బాలికలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కిశోర బాలికలు ఏలా ఉండాలి అన్న విషయం వివరించాలని సూచించారు. బాల్య వివాహాలు నిరోదించాలని అన్నారు. కాలేజి లెక్చరర్ కనకదుర్గా కిశోర బాలికలకు సంబందించి 9 అంశాల గురించి వివరించారు. అలాగే ప్రస్తుతం బాలికలకోసం వస్తున్న చట్టాల గురించి వివరించారు.అలాగే అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఎంతో కోలహలంగా నిర్వహించారు. స్కూల్ టీచర్లు, ఎఎన్ఎంలు, ఎంఎస్‌కెలు, అంగన్‌వాడీ టీచర్లు కిశోర బాలికల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు.ఈకార్యక్రమంలో విఏపిఆర్‌డి,హెల్త్‌సూపర్‌వైజర్లు సరస్వతి,పద్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఉమ,శకుంతల, విడవలూరు,కొడవలూరు, కోవూరు మండలాల సూపర్‌వైజర్లు ,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. భాగంగా పోస్టర్లు విడుదల చేశారు.

## బుచ్చి నారాయణస్కూల్‌లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు





**బుచ్చి జనవరి 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు కోలహలంగా నిర్వహించారు.ఎజిఎం రవి వర్మ ఆద్వర్యంలో ప్రిన్సిపల్ ఇస్మాయిల్ నేతృత్వంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎజిఎం రవివర్మ, ఆర్ఐ ఆదిశేషయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్ధిని, విద్యార్ధుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్ధుల తల్లిదండ్రులు ఎంతో ఆసక్తికరంగా ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ప్రతిభ కనబరచిన వారికి ప్రధానోపాధ్యాయుడు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు,పిల్లలు సాంప్రదాయ దుస్తులతో బోగిమంటలు వేశారు. గాలిపటాలు ఎగుర వేశారు. సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిఫల్ ఇస్మాయిల్, ఎం కృష్ణమోహన్, ఏడి రాజశేఖర్, వైస్ ప్రిన్సిఫల్ సుహాసిని, సుజాత,ఉపాధ్యాయ బృందం, విద్యార్ధిని, విద్యార్ధులు పాల్గోన్నారు.

## వి.ఎస్.యూ వైస్ ఛాన్సలర్ ప్రత్యేక సమావేశం..



**వెంకటాచలం,జనవరి 9,ప్రభాతవార్త:** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్. విజయభాస్కర రావు వివిధ విభాగ అధికారులతో ప్రతేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశ్వ విద్యాలయ విభాగాల ప్రగతి, పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు అందించే సేవల మెరుగుదల, మరియు కొత్త ప్రణాళికల అమలు గురించి విస్తృతంగా చర్చించబడింది. ముఖ్యంగా, పరీక్షల సంస్కరణలు, ఫలితాల వేగవంతమైన విడుదల, డిజిటల్ ఇనిషియేటివ్‌లు, మరియు పారదర్శకత కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వైస్ ఛాన్సలర్ విశ్వవిద్యాలయం అభివృద్ధికి సంబంధించి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించి, సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలను అందించారు. ఆయన ప్రత్యేకంగా, పరీక్షల సంస్కరణ లో భాగంగా ఈ డి పి సెల్ ఏర్పాటు, ఆన్‌లైన్ ఫీజు చెల్లింపుల పద్ధతులు, మరియు ప్రశ్న పత్రాల బ్యాంక్ అభివృద్ధి వంటి ప్రాధాన్యత కలిగిన అంశాలపై చర్చించారు. ఈ సమావేశం లో రిజిస్ట్రార్ డాక్టర్ కె సునీత, విశ్వవిద్యాలయ కళాశాలల ప్రిన్సిపల్స్ ఆచార్య సిహెచ్ విజయ,ఆచార్య టి.వీర రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్.మధుమతి, డీన్ సి డి సి డాక్టర్ యం. హుస్సేనయ్య, ఐ క్యు ఏసి డైరెక్టర్ ఆచార్య అందే. ప్రసాద్, ఆచార్య కె.వి.ఎస్.యన్.జవహర్ బాబు, డాక్టర్ ఆర్. ప్రభాకర్, సూపరింటెంట్ జి.రామకృష్ణ, యఫ్ ఓ, చాముండేశ్వరి తదితలు పాల్గొనారు.

## చికెన్ వేస్ట్ వాహనాలకు కోవూరులో ప్రవేశం లేదు



**కోవూరు, జనవరి 9 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్ శాఖ సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లో చేపల గుంటలకు చికెన్ వేస్ట్ రవాణా వాహనాలకు పూర్తిగా నిషేదం విధించడం జరిగిందని, ఎవరైనా దీనిని అతిక్రమిస్తే అటు వంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో వడం జరుగుతుందని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నవంబర్ నెలకు ముందే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కోవూరు నియోజకవర్గంలో ఎక్కడా కూడా చేపలగుంటలకు చికెన్ వేస్ట్ వాడకూడదని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారన్నారు. వారి సూచనల మేరకు కోవూరు సర్కిల్ పరిధిలోని రెండు మండలాల్లో ఎక్కడా కూడా ఈ చికెన్ వేస్ట్ వాహనాలు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. చేపలు సాగుచేసే రైతులు కూడా దీనిని దృష్టిలో పెట్టుకుని పర్యావరణానికి హాని కలిగించే ఈ చికెన్ వేస్ట్ వాడకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలన్నారు. ఎక్కడైనా ఈ చికెన్ వేస్ట్ వాహనాలు కనబడితే కోవూరు పోలీస్‌స్టేషన్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, ఉన్నారు.

## ఉల్లాస్‌ను విజయవంతం చేయాలి ఎంపీడీఓ



**ఉదయగిరి,జనవరి 9, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేప ట్టిన ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఉదయగిరి ఎంపీడీఓ అప్పాజీ ఏపీఎం మహ్మద్ కాజా రహమతుల్లా తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో వీఓఏలకు వ యోజన విద్యకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు వాచకాలను హాజరు రిజిస్టర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న 33 మంది వీఓఏలు ప్రతి ఒక్కరూ పది మంది చొప్పున నిరక్షరాస్యులను చదవడం రాయడం నేర్పించాలన్నారు. సీసీలు గురవారెడ్డి, రత్నకుమారి, సీవో విజయలక్ష్మీ, వీఓఏలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా దేహదారుఢ్య పరీక్షల ప్రక్రియ





**నెల్లూరు క్రైమ్,జనవరి9, ప్రభాతవార్త :** స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జరుగుతున్న పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్ధుల దేహధారుడ్య పరీక్షలను గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ ఎంపిక ప్రక్రియ సీసీ కెమె రాల నిఘాలో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు.ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు సూచించిన నియమాల ప్రకారం అభ్యర్ధులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా, ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగ నియామకాలు ఉంటాయని, ఎటువంటి దళారీల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.మెయిన్ గేట్ ప్రవేశందగ్గర నుండి డాక్యు మెంట్ వెరిఫికేషన్, బయో మెట్రిక్, ఫిజికల్ మెజర్మెంట్ టెస్ట్(పిఎంటి), ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పిఈటి) 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ జరిగే అన్ని ప్రదేశాలను స్వయంగా సందర్శించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బం దికి పలు సూచనలు చేశారు. అభ్యర్ధుల కొరకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, మంచినీరు మరియు ఇతర అవసరమైన అన్ని మౌలిక వసతులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరైన అభ్యర్థులతో మా ట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితులు, ఈవెంట్స్ కొరకు చేసిన ప్రిపరేషన్ పై ఆరా తీసి, వారిలో ఉత్సాహాన్ని నింపే ప్రయత్నం చేశారు.

**– ముగిసిన దేహ ధారుఢ్య పరీక్షలు** పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల నియామకం కొరకు నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలు గురువారంతో ముగిశాయి. చివరి రోజున 491 మంది హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా టైమింగ్ టెక్నికల్ ఇంజినీర్ లను జిల్లా ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లాలో 9 రోజుల పాటు దిగ్విజయంగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేసిన పోలీసు, దీశివీ సిబ్బందిని, అధికారులను, ప్రతి ఒక్కరికీ యస్పి అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, అడిషనల్ యస్పి (ఏఆర్) మునిరాజ , ఎస్బి డిఎస్పీ శ్రీనివాసరావు, టౌన్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి, రూరల్ డిఎస్పి గట్టమనేని శ్రీనివాసరావు, డిటిసి డిఎస్పి గిరిధర్ రావు, ఏఆర్ డిఎస్పి చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిపై బురదజల్లేందుకు అధికారులు ప్రయత్నిస్తే కేసులు వేస్తాం..!



**కావలి, జనవరి 9 ప్రభాతవార్త** ఎవరో చెప్పారని వైసిపిపార్టీపై బురదజల్లేందుకు అధికారులు ప్రయత్నిస్తే కేసులు వేస్తామని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరికలుచేశారు. కావలిలోని ఆయన నివాసంలో గురువారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కావలి లో 127 ఎకరాలు కబ్జాకు గురైందని, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించారని అధికారులు మీడియా సమావేశంపెట్టి వివరాలు వెల్లడించారు. ప్రభుత్వస్థలాలు ఎవరైనా ఆక్రమించిఉంటే స్వాధీనం చేసుకోవాలని పలుమార్లు చెప్పడం జరిగిందన్నారు. సమాచారహక్కుచట్టంకింద కావలి ఆర్డీఓ, తహశీల్దారు, మున్సిపల్ కమీషనర్లకు వివరాలు అడగడం జరిగిందన్నారు. తాను తెలుగులో అర్జీ దాఖలు చేశానన్నారు. అధికారికంగా, అనధికారికంగా ఎన్నిఎకరాలు కబ్జాకు గురయ్యాయో వివరాలు ఇవ్వాలని ఆ అర్జీలో కోరడం జరిగిందన్నారు. అయితే, ఈ అధికారులకు తెలుగువచ్చో.. రాదో.. నాకు తెలియదుకానీ, నలభైఅయిదు రోజుల తర్వాత 60 ఎకరాల్లో అధికారికంగా లేఅవుట్లు వేశారని సమాధానం ఇచ్చారన్నారు. కావలి నియోజకవర్గంలో 265 ఎకరాలు కన్వర్షన్ చేసినట్లు తెలిపారన్నారు. అయితే 127 ఎకరాలకు సంబంధించి ప్రభుత్వస్థలాలు, కాలువలు, గుంతలు, స్మశానాలు ఆక్రమించుకున్న వివరాలుమాత్రం ఇవ్వలేదన్నారు. వైసిపిపార్టీపై బురదజల్లేందుకు తప్పుడు సమాచారమిస్తే అలాంటి అధికారులపై కేసులు వేస్తామని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి హెచ్చరికలు చేశారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ప్రచారం,ఆర్భాటం ఎక్కువతప్ప, అభివృద్ధి అంటూ ఏమీలేదన్నారు. ప్రజలుకూడా ప్రశ్నించాలన్నారు. కావలి పట్టణంలో ఒక్క వైసిపి ఫ్లెక్సీలు మాత్రమే తొలగించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

**–తహశీల్దారు కార్యాలయ ఆవరణంలో పెట్రోల్‌బంకు నిర్మాణాన్ని అడ్డుకుందాం…** కావలి తహశీల్దారు కార్యాలయ ఆవరణంలో పెట్రోల్‌బంకు నిర్మాణాన్ని నిలిపివేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్యే ప్రతా ప్‌రెడ్డి తెలిపారు. బుద్ధి ఉన్న వ్యక్తులు ఎవరైనా వివిధ కార్యాలయాల ప్రాం గణంలో అన్నా క్యాంటీన్, పెట్రోల్‌బంకులను ఎవరైనా ఏర్పాటుచేస్తారా.. అంటూ ఆయన ప్రశ్నించారు. కావలిలో గతంలో పనిచేసిన ఆర్డీఓతో పెట్రోల్‌బం కు నిర్మాణం విషయంపై మాట్లాడడం జరిగిందన్నారు. ఆనాడు కలెక్టర్ ఆదే శాలతో పెట్రోల్‌బంకు నిర్మాణానికి ప్రతిపాదనలు ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ విషయం ఎమ్మెల్యేగా మీకు తెలియదని ఆ ఆర్డీఓ చెప్పారన్నారు. కావలి ఎమ్మెల్యే అమాయకులు కాదని, తెలుగుదేశం ప్రభుత్వంలో ఆయన అనుకుంటే ఈ నిర్మాణం ఆగిపోతుందని తెలిపారు. అభివృద్ధికోసం తాము ముందుకు వసామన్నారు. అందుచేత ఎమ్మెల్లే, తాము అందరంకలసి తహశీల్దారు కార్యాలయ ఆవరణంలోని పెట్రోల్‌బంకు నిర్మాణాన్ని ఆపివేద్దామన్నారు. ఈ పెట్రోల్‌బంకు నిర్మాణంవెనుక ఓ పెద్ద హైడ్రామా నడుస్తుందన్నారు. వివిధ కార్యాలయాలు ఉన్న ఈ ప్రాంతంలో ఎక్కువ అవరణం ఖాళీగా ఉంచాలన్నారు. నిత్యం ఈ కార్యలయాలకు రాకపోకలు సాగించేవారి వాహనాలు,తదితరవాటిని పార్కింగ్‌కు స్థలం ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. అలాంటప్పుడు ఇక్కడ పెట్రోల్‌బంకు నిర్మాణం ఎలాచేస్తారని ఆయన ప్రశ్నించారు. వెంటనే నిలిపివేయాలన్నారు.

**–మున్సిపాలిటీలో అవినీతి, దోపిడీ తాండవం చేస్తుంది…** కావలి మున్సిపా లిటీలో అవినీతి, కమీషన్ల దోపిడీ తాండవం చేస్తుందని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పట్టణంలో గ్రౌండ్ ఫ్లోర్‌కి 50వేలు, ఫస్ట్‌ఫ్లోర్‌కి 50వేలు, సెకండ్‌ఫ్లోర్‌కి 50వేలు వెరసి మొత్తం 1లక్షా 50వేలు లంచం తీసుకుని అనుమతులిస్తున్నారన్నారు.ఈలంచం కమీషనర్,టిపిఓ వివేక్, తదితరులకు ముడుతుందని ఆరోపణలు చేశారు. పారిశుధ్యం పట్టణంలో లోపించిందన్నారు.ప్రజలనుండి పిండుతున్నఈ లంచం భాగోతాలపై చర్యలు చేపట్టాలన్నారు.

**–ఎవ్వరికీ భయపడక్కరలేదు…** ఇటీవల మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షుడు జగనన్న ఎవ్వరికీ భయపడవద్దని చెప్పారన్నారు. రానున్న ప్రభుత్వం జగనన్న దేనని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. వైసిపి నాయకులు, కార్యకర్తలను వేధించినవారి పేర్లు గుర్తుపెట్టుకోవాలని జగనన్న చెప్పారన్నారు. రానున్న మన ప్రభుత్వంలో వారి భరతంపడతామని జగనన్న తెలిపారన్నారు. టిడిపిలో నాయకులుకాని, అధికారులుకానీ బెదిరిస్తే బెదరవద్దన్నారు. ప్రజలకు మంచి చేయాలన్నదే తన లక్ష్యమన్నారు. అల్లుఅర్జున్ సినిమాకు సంబంధించి తొక్కిసలాటలో ఒకరు మృతి చెందితే గందరగోళం సృష్టించారన్నారు. డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ పర్యటనలో కొందరు చనిపోతే ఎటువంటి చర్యలులేవన్నారు. ఇప్పుడు తిరుపతిలో జరిగిన సంఘటనలో ఈఓపైన, పోలీసులపైన ఎటువంటి యాక్షన్ లేదన్నారు. నారా చంద్రబాబునాయుడు మోసంచేసి అధికారం చేజిక్కించుకున్నారని ప్రజలు వాస్తవాలు తెలుసుకున్నారని, జగనన్నకు మళ్లీ పట్టంకట్టేందేకు సిద్ధమయ్యారని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కనమర్లపూడి వెంకటనారాయణ, వైసిపినేతలు జంపాని రాఘవులు, మాజీ ఏఎంసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విజయదీపిక స్టడీ మెటీరియల్ రూపొందించిన ఉపాధ్యాయులకు సన్మానం





**నెల్లూరు, జనవరి 9, ప్రభాత వార్త – కలెక్టరేట్** మార్చి 2025 జరగబోవు ఎస్ ఎస్‌సి పరీక్షలకు, జిల్లాలో వున్న 318 జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 15,597 పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులను సమాయత్తం చేయుటకు, అన్ని సబ్జెక్టులకు సంబందించిన సుమారు 40 మంది ఉపాధ్యా యులు,విషయ నిపుణులతో చర్చించి ప్రశ్నల వారీగా పాఠ్యాంశములలోని ముఖ్య ప్రశ్నలను, మాదిరి ప్రశ్నపత్రాలను రూపొందించి విజయదీపిక స్టడీ మెటీరి యల్ (ఇంగ్లీష్, తెలుగు మీడియం)లలో జిల్లా ప్రజా పరిషత్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్నారు అని విజయదీపిక స్టడీ మెటీరియల్ రూపొందిం చడములో కృషి చేసిన సుమారు 40 మంది ఉపాధ్యాయులను ఈ రోజు సన్మానించడమైనది. ఈ స్టడీ మెటీరియల్ జిల్లాలోని అన్ని పాఠశాలలకు నిన్న నుండి పం పిణి చేయడం ప్రారంభం అయింది. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు భావి జీవితాన్ని దృష్టిలో వుంచుకొని, మీ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చుటకు ప్రణాళికాబద్ధంగా పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలను సాధిస్తారని ఆశిస్తు న్నాను. జిల్లాలోని ఉపాధ్యా యులంతా అంకిత భావంతో కృషిచేసి మెరుగైన ఫలితాల సాధనకై మరియు ఫలితాలలో జిల్లాను ప్రధమ స్థానములో నిలపాలని కోరుకుంటున్నాను. స్టడీ మెటీరియల్‌ను రూపొందించిన నిపుణులైన ఉపాధ్యా యులకు నా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ స్టడీ మెటీరియల్ తయారీ కొరకు కృషి చేసిన జడ్పి సిఈఓ విద్యరమ కి, జడ్పి డై సిఈఓ మోహన్ రావు కి, డిఈఓ బాలాజీ రావు కి, డిసిఈబి సెక్రటరీ, టివి రామ కుమార్‌కి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ, డిప్యూటీ సీఈఓ, డీఈవో, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కెబిర్ పాఠశాలలో ముందస్తు సంక్రాతి సంబరాలు



**నెల్లూరు,జనవరి9 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్దానిక బివి నగర్‌లోని కెబిఆర్ పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు–2025ను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్యఅతిధులుగా బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి,నారాయణ కళాశాల డీన్ శ్రీనివాసరావులు పాల్గొని మాట్లాడారు. నేటి యాంత్రిక జీవితంలో మన సంస్కృతి , సాంప్రదాయాలను భవిష్యత్ తరాలాకు తెలియజేసేందుకు ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ అవసరమన్నారు. విద్యార్దులకు సంస్కృతి పట్ల అవగాహన కల్పించేందకు కెబిర్ విద్యాసంస్థలను చేస్తున్న కృషిని వారు అభినందిచారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కె.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతు తమ విద్యాసంస్థల్లో విద్యార్దులకు సంస్కృతి, సాంప్రదాయాలను తెలిపేందకు ప్రతిఏటా ఈ వేడుకలను క్రమం తప్పకుండా నిర్వహించటం జరుగుతుందన్నారు. విద్యతోపాటూ అన్నీ రంగాల్లో ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్దులు సాంప్రదాయ వస్త్రవేషదారణల్లో చేపట్టిన రంగవల్లుల పోటీలు,గాలిపటాల పోటీలు,బొంగరాలు ఆట వంటి కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్దుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బోగిమంటల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించాలి



**నెల్లూరు,జవనరి9 ప్రభాతవార్త–విద్య** భోగిమంటల్లో ప్లాస్టిక్ వ్యర్దాలను నివారించాలని ప్రముఖ ఊపిరి తిత్తుల వైద్యులు డాక్టర్ సి.ప్రేమ్ దీప్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్దానిక పప్పులవీధిలోని వైవిఎం ఉన్నత పాఠశాలలో బ్లాక్ బోర్డ్ మిత్రమండలి, పిఎంపి అసోషియేషన్ ల ఆధ్వర్యంలో విద్యార్దులకు భోగిమండలు–పవిత్ర హోమం అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు భోగిమంటలు అనే సాంప్రదాయంపై అవగాహన లేని కొందరు ప్రజలు, ఆకతాయిలు ప్లాస్టిక్ వ్యర్దాలను, టైర్లను రోడ్ల కూడలిలో వేసి కాలుష్యాన్ని పెంచుతున్నారన్నారు. దీనితో వాతావరణం చెడిపోతుందన్నారు. అనేక రోగాలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఇటువుంటి చెడ్డ అలవాట్లను విడనాడాలనికోరారు. ఈకార్యక్రమంలో జయప్రకాష్ , ప్రసాద్, వేణుగోపాల్, రామదాసు, రాజశేఖర్, శి, గౌస్, బాష పాల్గొన్నారు.

## లుంబిని పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**చేజర్ల జనవరి 9ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని లుంబిని ప్రవేటు విద్యా లయం నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆ వేడుకల్లో విద్యార్ధులు హరిదాసు, గంగిరెద్దు లు,పలు వేషాలతో అలంకరించారు. పల్లె వాతావరణం ఉట్టిపడే విధంగా పూడి గుడిసెలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు,పాటలతో బాలికలు నృత్య ప్రదర్శనలు రంగవల్లులు పాల్గొన్న బాలబాలికలకు బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ బి రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మకరజ్యోతి దర్శనానికి వెళ్లిన అయ్యప్ప భక్తులు



**ఉదయగిరి, జనవరి 9, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణానికి చెందిన 12 మంది అయ్యప్ప భక్తులు గురువారం శబరిమల మకర జ్యోతి దర్శనానికి తరలివెళ్లారు. స్థానిక శివాలయంలో బాలాజీ గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అక్కడి నుండి ఊరేగింపుగా బయలుదేరి ఆనకట్ట సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి తరలివెళ్లి అయ్యప్ప స్వామి భక్తులు కుటుంబ సభ్యులు పాల్గొని ఆశీర్వదించారు.

## తొక్కిసలాట బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**కోవూరు, జనవరి 9, ప్రభాతవార్త** తిరుప తిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబరు వేమిరెడ్డి ప్రశాంతిఎడ్డి బాధితులకు బాసటగా నిలిచారు. గురువారం ఉదయం హుటాహుటీన తిరుపతికి వెళ్లిన ఆమె తిరుపతిలోని పద్మావతి హాస్పిటల్స్, స్విమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారితో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో చర్చించారు. బాధితుల యోగ క్షేమాలపై ఆరా తీవారు. సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని వారికి సూచించారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, ఎవరు అధైర్య పడవద్దని స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.25లక్షల పరిహారం ప్రకటించిన విషయంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## అమిత్ షాను బర్త్ రఫ్ చేయాలి - కాంగ్రెస్



**నెల్లూరు రూరల్, జనవరి 9, ప్రభాతవార్త** ఏఐసిసి పిలుపు మేరకు రాజ్యాంగ శిల్పి అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన సిగ్గుమాలిన వ్యాఖ్యలు ను ఖండిస్తూ నెల్లూరు రూరల్ కొత్తూర్ దగ్గర ఉన్న అం బేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు జై బాపూజీ జై భీమ్ జై సంవి ధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూ రు దేవకుమార్ రెడ్డి సూచన మేరకు అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని రూరల్ ఇంచార్జ్ మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు. రాజ్యాంగ రూపశిల్పి అణగారిన వర్గాల ఆశాజ్యోతి నిమ్న కులాల జీవితాలలో వెలుగులు నింపిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను వక్రీకరించి మాట్లాడడం సిగ్గుచేటు అని మీడియా ఇంచార్జ్, అడ్వకేట్ కే సంజయ్ కుమార్ అన్నారు. 75 సంవత్సరాల రాజ్యాంగ స్ఫూర్తి, విలువలపై చర్చించే బదులు, అంబేద్కర్‌ని అసభ్యంగా వక్రీకరించి మాట్లాడటం బిజెపి నిజస్వరూపాన్ని బయటపెట్టిందని అన్నారు. వెంటనే బేషరతుగా అమిత్ షా క్షమాపణలు చెప్పాలని, హోమ్ మినిస్టర్‌గా ఉన్న అమిత్ షాను బర్త రఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు అల్లావుద్దీన్, మండల అధ్యక్షులు హుస్సేన్ భాష జనరల్ సెక్రెటరీ ఇర్ఫాన్ సుజాత సేవాదళ్, రెహమాన్, హనీఫ్, ఆదినారాయణ బద్రి, మరియదాస్, సమీర్, సర్దార్ పాల్గొన్నారు.

## న్యూలిటిల్ ఫ్లవర్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు





**కోవూరు జనవరి 9 ప్రభాతవార్త** కోవూరులోని కోనమ్మ తోటలో ఉన్న న్యూలిటిల్‌ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం సంక్రాంతి ముందస్తు సంబ రాలు అంబరాన్ని అంటాయి. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ నందకిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సంక్రాంతి సెలవులను సంతోషంగాను మీ కుటుంబాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జరుపుకో వా లని ఈ సందర్బంగా ఆయన విద్యార్దులకు సూచించారు. పాఠశాల డైరెక్టర్ వై.అనిత మాట్లాడుతు ఇటువంటి వేడుకలను తమ పాఠశాలలో తరచు నిర్వహిస్తు విద్యా ర్దులలో దాగి వున్న అనేక నైపుణ్యాలు వెలికితీసి తమ వంతు చర్యలు తీసకుంటు న్నామని అన్నారు.ఈ సందర్బంగా విద్యార్దినిలు రంగవల్లులను ఎంతో ఆకర ణీ యంగా తీర్చిదిద్ది తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం విద్యార్దిని,విద్యార్దులు గాలిపటాలు ఎగుర వేసి తమసంతోషాన్నిపంచుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కోటయ్య, విజయపాఠశాల ఇంచార్జిబాలు,ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నగదుపురస్కారం అందించినందుకు ధన్యవాదాలు




**నెల్లూరు,జవనరి9 ప్రభాతవార్త–విద్య** అంతర్జాతీయ పారా అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని విజేతగానిలిచిన తనకు లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని పారా అథ్లెటిక్ అంతర్జాతీయ క్రీడాకారిని భవాని పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్దానిక ఏసీసుబా ్బరెడ్డి క్రీడా ప్రాంగణంలో జిల్లా క్రీడాశాఖ అధికారితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు ధాయిలాండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ పారా అథ్లెటిక్ పోటీల్లో భాతర జట్టు తరపున పాల్గొని 100మీటర్ల పరుగుపందెం, షాట్‌పుట్‌లో తాను రజతపతకం సాదించటం జరిగిందన్నారు. తన ప్రతిభను గుర్తించిన శాప్‌చైర్మన్ రవినాయుడు ఎన్ఆర్ఐ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దృష్టికి తీసకువెల్లి తనకు లక్ష పురస్కారం అందించేందుకు కృషిచేశారన్నారు. అనంతరం జిల్లా క్రీడాధికారి యతిరాజ్ మాట్లాడుతు నెల్లూరు జిల్లా తరపున అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచిన భవాని రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాదించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన క్రీడా పాలసీతో ఇటువంటి ప్రతిభ కలిగిన క్రీడాకారులకు మంచి గుర్తింపు లబించనుందన్నారు.ఈ కార్యక్రమంలో మాల్యాద్రి నాయుడు, కోచ్ జసీమ్, కటారి యాదగిరి, గురుప్రసాద్, సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే



**వింజమూరు,జనవరి9,ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని బిసికాలనీలోని ప్రాధమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పన ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరై ఆచార సాంప్రదాయాలు, పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం భోగిమంటలు వేసి విద్యార్థులతో కలిసి భోగి వేడుకలను నిర్వహించారు. ఎంపిడిఓ శ్రీనివాసులురెడ్డి, ఎంఇఓ మధుసూ ధన్‌రెడ్డి ,ఎంఇఓ కార్యాలయసిబ్బంది మౌనిక, శ్రీహరి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.